# అపరమాలవీయ

మాలవీయాకి విద్య అంటేయెంత గౌరవమంటే, విద్యా వ్యాప్తికి ధనసేకరణ చేయాలని బయలుదేరి, గొప్పబిచ్చ గాడు అని బిరుదు తెచ్చుకున్నాడు విరాళాలు సేకరించేప్పుడు అవమానాన్ని లెక్కచేసే వాడుగాదట విరాళం పూడీపడాల్సిందే మాలవీయా యెంత సీరియస్సో అంత హ్యూమరస్.

ఆయన విదేశం వెళ్ళినప్పుడు యూనివర్శిటీలు చూసి వచ్చాడు మనకుమాత్రం యూనివర్సిటీ వద్దా అని బెనారెస్ హిందూ యూనివర్సిటీ అని స్థాపించాడు కొంతమంది ఉపాధ్యాయులు, జీతంతీసుకోము అంటే, మరి కొంతమంది సగం జీతంచాలు అన్నారుట అంతటితో వూరుకోలేదాయన తానే ప్రచారం చేసి ప్రోత్సహించాడు మంచి దుస్తులేసుకుని, అందంగా ఆరోగ్యంగా కనిపిస్తూ తరగతినిండా విద్యార్థులుంటే చాలు ఇరవై శాతం మార్కులతో పాసుకావచ్చు మొత్తం పాఠ్యాంశాల మార్కులు కూడి, విద్యార్థికి వచ్చి మార్కులు కూడి శాతం కడితే యిరవై శాతం వచ్చినాచాలు వుత్తీర్ణులౌతారు అని నచ్చ చెప్పేవాడుట, పిల్లల్ని బడికి పంపండి పుస్తకాలు పట్టుకుని బడికివస్తేచాలు అని ప్రోత్సహించేవాడుట.

యూరివర్సిటీ పరీక్షలకి ప్రైవేట్‌గా చదివి పరీక్షవ్రాసి వుత్తీర్ణులు కావచ్చు అని మరో సౌకర్యం గూడా కల్పించాడుట

అంతటితో అయిపోలేదు. యూనివర్సిటీ అభివృద్ధి జెందుతుంటే డబ్బుకావాలి అప్పుడు సూర్యుడ స్తమించని సామ్రాజ్య ప్రభువు అయిదవ జార్ట్ చక్రవర్తి వస్తే, జాతియోద్యమంలో పాల్గొన్న వారంతా, వుద్యమనాయకులంతా నల్లజెండాల ప్రదర్శన చేసి, అసంతృప్తి వెల్లడించారు, కాని మాలవీయా

చక్రవర్తి నాహ్వానించి గౌరవించిన యూనివర్సిటీకి సంబంధించిన నివేదికను సమర్పించి,వవర్లో వున్న వుద్యోగులకు యూనివర్సిటీ చూపి యూనివర్సిటీకి గ్రాంటుస్ సంపాయించ గలిగాడు.

ఓసారి వోగొప్పధనికుని యింటికి వెళ్ళి విరాళమివ్వమని అడిగాడు ధనికుడు హేళనచేసి యివ్వనన్నాడు.

అలా అంటే వెళ్తానా? యెంతివ్వాలమంటే అంతేయివ్వండి ఒట్టివేడులతోవోనా? ఇంతే నా అనను అనివృత్తరీయం కొంగు పట్టుకుని ముష్టివేయమన్నాడు ధనికుడు కోపగించి శాస్తిచేసి పంపాలని తనకాలిబూటుతీసి మాలవీయా పట్టుకున్న ఉత్తరీయంలో వేశాడు.

మాలవీయా యేమనలేదు కృతజ్ఞత తెలిపి వెళ్లిపోయాడు మరునాడు నాలుగు వీధుల కూడలిలో దాన్ని వేలం వేశాడు.

ఇది ఫలనాధనికుని బూటు యునివర్సిటీకి విరాళంగా యిల్చారు. దీనిని వేలంవేసి డబ్బుచేస్తున్నాను ఆడబ్బు యూనివర్సిటీకి చెందును అంటున్నాడు,

చాలామంది నవ్వుతూ ముందుకు వచ్చారు ఈలోపల యిదంతా ధనికునికి తెలిసి, చెంపలేసుకుని మనుషుల్నితో మాలవీయాను రప్పించాడు ఆబూటుతానే తీసుకున్నాడు లక్ష విరాళమిచ్చి వంపేశాడు మాలవీయా నవ్వుతూ వెళ్ళిపోయాడు,

శాయిశౌరి క్రీస్తు చెప్పినట్టు, యీచేతితో చేసింది ఆ చేతికి తెలియగూడదు అని విద్యాప్తిచేస్తూ తన వృత్తిని గౌరవంగా సాగిస్తున్నాడు.

అతని ఆశ్రమం పెద్దదే సముద్రపొడ్డున ఖాళీస్థలం అద్దెకు తీసుకుని ప్రకృతివైద్యం మొదలు పెట్టాడు పరిశోధనా చేస్తున్నాడు మొదట్లో పాకలు వేసి మొదలు పెట్టిన ఆశ్రమం. కాటేజస్‌తో మొక్కలతో ఫెన్సుతో కలకలలాడింది కొబ్బరి మామిడి, గజనిమ్మ, అరటిచెట్లు పెరిగాయి ఆశ్రమానికెదురుగా బీచీ, ఆకర్షించాయి రోగులురాసాగారు ఆదాయం వృద్ధి అవుతున్నకొద్దీ ఆశ్రమం అందం హెచ్చింది పూలమొక్కలూ, కూరపాదులూ గూడా కనిపిస్తున్నాయి, ఇదేదోమంచి వైద్యమే, లేకపోతే ఇంతమంది రోగాలెలాకుదురుతున్నాయీ! అనుకున్నారు పురజనులు రోగులు ముందే చెప్పుకుంటేనే కాటేజ్ దొరకుతుంది, అసలు వైద్యుడు శాయి అందడు అందితే మేలే గాని కీడు జరగదు,

మొదట్లో శాయిశౌరిని గేలిచేసిన యిద్దరు ముగ్గురు వైద్యులు వీడూ వైద్యంగాక యింకేదో హాబీగూడా చూస్తున్నాడు హాబీవల్లే ప్రజలకు దగ్గరౌతున్నాడు అని కూడబలుక్కుని శాయిశౌరితో మైత్రి పెద్దది చేసుకుని, తామూ ఆ ఆశ్రమంలో వైద్యం చేసుకుంటాము కొన్ని కాటేజస్ కేటాయించమని అడిగారు.

శాయిశౌరి, నేను అందనప్పుడు వీళ్ళున్నా అందుతారు అనుకుని తన సహకారం అందించాడు.

ఒకరోజు ఒకనడివయస్కుడు తనకొడుకుని ప్రకృతి వైద్యం చేయించాలని తెచ్చాడు శాయిశౌరి అందాడు అలా కూచోండి యేమిటి కంప్లెయింట్ అబ్బాయి బావున్నాడు, కొబ్బరినీరుతాగండి యెండలు ముదురుతున్నాయి పొద్దెక్కి వచ్చారే, పొద్దున్నె రావచ్చు వాచ్‌మన్ గేటుతీస్తాడు అన్నాడు ండ్రికొడుకూ కుర్చీల్లో స్థిమితపడి, నమస్కారం డక్టరుగారూ

అని కొబ్బరి నీరు అందుకున్నారు. వీడు అల్లోపతీ చదువుతా నంటాడు నాకూ యిష్టమే కాని కోచింగ్‌సెంటర్‌కి పంపినా లాభం లేకపోయింది అన్నాడు తండ్రి.

ప్రైవేట్ కాలేజస్ ఉన్నాయి ఇతరరాష్ట్రాలలోవున్నాయి డొనేషన్ పద్ధతివున్నది తెలియదేమో తండ్రిగ్గాసుంచి, చేతులు నలుపుకున్నాడు డొనేషనంటే హిమాలయా రోహణం లాగా వున్నది వేయి అనేది పదిలాగా ట్రీట్ చేస్తున్నారు అన్నాడు. అవును నేను చెప్పే వైద్యం మీకిష్టమేనా? అన్నాడు నవ్వుతూ అనవేవ్ర ప్రోత్సాహమిస్తుంది,

ఇష్టమే చేయగలనేమో చూస్తా, చెప్పండి,

అప్పుతెచ్చి డొనేషన్‌కట్టేసి అబ్బాయిని మెడికల్‌కాలేజీకి పంపచ్చు మెల్లిగాతీర్చచ్చు అనితెలిగ్గాతోచేట్టు చెప్పాడు,

ఇచ్చే వెరదాతేడీ? నాకు పరపతీలేదు, తాకట్టుపెడదా మంటే భూమిగాని. యిల్లుగాని బంగారం గానిలేవు అని తల వంచుకున్నాడు తండ్రి.

అదేనుంత యిబ్బందిగాదు నేనిప్పిస్తా ఇచ్చేవారున్నారు నేనుహామీవుంటాను కానిమీరు యిచ్చిన మాటమీద నిలబడాలి,

తండ్రిలేచి నిలబడిదణ్ణం పెట్టాడు అలాగే అలాగే యెప్పుడు రమ్మన్నారు? అనడుగుతూ కొడుకును నించోబెట్టాడు.

వన్ను వెప్పి అంటున్నాడు పీకించాలా అని చూపించాడు.

అవసరం లేదు ప్రకృతి వైద్యంతో అవాపూ నీరూ తీసేస్తుంది!

కాలుమీద సెగ్గడ్డ అనిలాగూపైకిలాగి పిక్కమీద గడ్డ చూపాడు.

అదీ అంతే ఆకువేసి కడితే పగిలిపోతుంది, వచ్చిపసుపు కొమ్ము అరగదీసి గంధం వేస్తే రోజూకొంచెంకొంచెం రసి అంతావచ్చేస్తుంది లోపలికి రండి కట్టుకడతా అనిలేచాడు శాయిశౌరి.

అన్నాయ్! అని నిలబడింది కామేశ్వరి. శాయిశౌరి తడ్త్రి చూశాడు గడవలో దూరవుబంధువు చెల్లెలు వరస అవుతుంది శాయిశౌరి పిండికట్టువూడదీసి, వెచ్చగా వున్న పిండి వుడక బెట్టినది గడ్డకుచుట్టూవుండేట్టు మెల్లిగావుంచి, కట్టుకట్టి పంపేశాడు. మెత్తబడుతున్నది వాపు అని ధైర్యం చెప్పాడు.

ఇప్పుడేనా రావటం కామూ అలాకూచో అన్నాడు.

ఇప్పుడేరైల్లోంచదిగి బయల్దేరి వచ్చా మీ అశ మంపేరూ నీ పేరూ పేపర్లోచదివి బయల్దేరి వచ్చేశా మా ఆడపడుచు కూతురుకి సంబంధంచూడాలని సరస్వతప్క ఆడపడుచుకు తోడురమ్మంటే కూడవచ్చాను ఈవుళ్లో ఆమెకియెవరూ తెలియదు అన్నాది కూచుంటూ.

బండిలోవున్నారా సరస్వతమ్మగారు లోపలికి తీసుకురా అన్నాడు.

పెట్టిబెడ్డింగ్ బండివాడుతేగా ఆమే వచ్చింది.

కామేశ్వరి అన్నాది నాకళ్లూ సంవత్సరానికోసారి అగస్టులో యెర్రబడతాయి, ఇసగపడ్డట్టు వుంటుంది, అప్పుడే అయిదేళ్ళయింది తగ్గటంలేదు రెండు నెలలు ఒక్కోసారి మూసు

నెలఉండి మంటగూడా మొదలేతున్నది కంటి చుక్కలు వాడాము బికాంప్లెక్సు ఇంజెక్షన్స్ తీసు కోమన్నాడు డాక్టరు యెమీ లాభించలేదు నీకు చూపమని అమ్మ చెప్పింది. అలాగే మెల్లిగా అడవడుచు కంప్లెయింటూ చెప్పింది.

కొన్నాళ్లిక్కడుండాలి అన్నాడు.

ఆమెకి వీలుకాదేమో, సంబంధాలుచూస్తున్నారు

వస్తూపోతూవుండచ్చు ఈఆశ్రమంలోనే మరోముగ్గురు, మూలికావైద్యం తొట్టిస్తానంధెరకి మాసేజ్ చేసినయం చేసే ధెరకీ, నప్వథెరకీ ప్రాక్టీస్ చేస్తున్నారు వారినీ సంప్రదిద్దాము భోజనం చేయండిద్దరూ అటుగావెళ్తే స్నానాలగదులున్నాయి అ) లేదాడు,

మరునాడు, యిద్దరు ఆశ్రమవాసులను తోడుతీసుకుని సంబంధం చూడటానికి వెళ్ళింది సరస్వతమ్మ.

కళ్లు నయమౌతాయిలే నీసంగతెల్లావున్నారీ? అనడిగాడు శాయిశౌరి,

మామూలేపైకి యేదోఫార్మాలిటీస్ వుంటాయిగానీ చదువురాదనీ, సంతూలేదనీ గేలిచేస్తునే వుంటారు, వాళ్ళమ్మ యిలు ఒకామె హిందీ యెమ్మె వెలిగిస్తుంటే మరొకామె యింగ్లీష్ యెమ్మెవెలిగిస్తున్నాది అని మొహం అదుకున్నాది కామేశ్వరి.

మొదటిది పరిష్కరిద్దాము ఈ ఆశ్రమంలో ఒకదిఖరోగి పంతులమ్మ వున్నది మధుమేహం కంట్రోల్‌వేస్తున్నది ఆమెలో విశేషమేమంటేటే ఆరు నెలలో చదువనూ వ్రాయనూ నేర్పి, చక్కగా యింగ్లీష్ మాట్లాడటం నేర్పుతుంది రిసెర్చ్‌చేసి

సులభ పద్ధతులు కనిపెట్టింది విజ్ఞానం వికాసం, పుత్సాహం కలిగేట్టు కథలు చెపుతుంది నీకామెను పరిచయంచేస్తాను. నువ్వయింటికెళ్తే నిన్ను చూసి అత్తవారు ఆశ్చర్యపోతారు అని ప్రోత్సహించాడు

యేమివ్వాలామెకి?

అదితర్వాత మాట్లాడచ్చు డయబ్ చూస్తున్నాము టెస్టు చేస్తూ కంట్రోల్ చేస్తున్నాము.

మరి మా ఆయువసంగతో నీకు తెలుసు.

నువెళ్ళి మీ ఆయన్ని తెస్తూవుండు దింపివస్తుడు, విద్యోగం వదిలేశాడుగా ఆబాధిర్యం గూడా క్యూర్ వేయచ్చేమో చూద్దాము, అన్నాదు,

భర్త యంపోవంపితే కామేశ్వరి మనియార్డర్ ఫారమ్ మీద సంతకం చేసి తీసుకుంటూ తృప్తిగా నవ్వుకున్నది ఆడబడుచు సరస్వతమ్మ డయాబిటిక్ కంట్రోల్ చేసుకోటం నేర్చుకుని వెళ్ళిపోయింది టెస్టుచేయించుకుంటూ జాగర్తగావున్నానని పోస్టుకార్డు రాసిపడేసింది కామేశ్వరి భర్త రక్తపోటు తగ్గిందుకు తొట్టి స్నానం థెరపీకి ఒప్పుకున్నాడు,

పోస్ట్‌మాస్ మరోరసీదూ వుత్తరమూకార్డు అందించి వెళ్ళిపోయాడు వుత్సాహంతో పుత్సుకతతో చదివింది కామేశ్వరి దుర్గఅనే అమ్మాయి డబ్బు అందినట్టు సంతకం చేసి కిందచోటు వుంటే శాయి బాబుగారికి, నమస్కారం నేను శ్రద్ధగాచదివి ట్రైనింగ్‌పాసైనాను. జర్వం రావటం లేదు, ఉద్యోగానికి పెట్టుకున్నాను రాగానే జాయినై మీకు తెలియబెస్తాను

నేను గట్టునబడటానికి ధైర్యోత్సాహాలివ్వటమేగాక, మొనేటరీ హెల్ప్ గూడా అందించారు. దేవుడు మీకు మేలుచేయుగాక.

మెల్లిగా కూడబలుక్కుంటూ యింగ్లీషు సులభ శైలిలో వ్రాసింది చదివింది అదీ అంతేయెవరో మెడికల్ స్టూడెంట్ వ్రాశాడు నాకు పాధాలజీలో గోల్డ్ మెడల్ వచ్చింది, పి జి కోర్సుకి సెలెక్టయినాను విదేశం వెళ్లాలని టైచేస్తున్నాను. నాకు వంటి దురదలు బాగా తగ్గిపోయాయి లివర్ బాగుపడింది. మీరు నామీదపెట్టిన పెట్టుబడి సత్ఫలితాలిచ్చింది కృతజ్ఞుడను. హరిరామ్ ఖమ్మమ్.

ఓసారి యింటికెళ్ళి రావాలని అన్నకోసం చూస్తుండగా శాయిశౌరి వచ్చేశాడు ప్రకృతివైద్యశాల అంతా సందడిగా వున్నది. లింగరాజు మాత్రం కొంపమునిగి నట్టు ఆదుర్దాగా కనిపించాడు.

ఆశ్రమమంతా వోసారి రౌండ్ తిరిగివచ్చాడు. భోజనాల వేళ అయింది. లింగరాజు శాయిశౌరి పరసన భోజనానికి కూచున్నాడు గానీ, ముద్ద మింగుడుపడటంలే నోటివరకే పోవటం లేదు.

ఆయన్ని గమనించిన శాయిశౌరి అడిగాడు.

యేమిటి బాధ? భోజనం కానీయండి. బాధేమరి నేను వచ్చి మూడు రోజులైంది. మీరు అందలేదు మీకు, మీరు తెచ్చిన ఆసామీకి మీమాట మీద నమ్మకముంచి, మీరు హామీ వున్నారని అప్పుపెట్టాను నోటన్నా వ్రాయాలేదు, అంతనమ్మక ముంచానన్నమాట కాని వారు చెల్లించనే లేదింతవరకూ. మీ

మీదికి వత్తిడి తేలేను వెలగగుజ్జువచ్చిడి గొంతకడ్డంవడ్డట్టున్నది అన్నాడు కళవళపడుతూ.

శాయిశౌరి నవ్వాడు అదాబాధ: మందున్నదీ యిప్పుడే యిస్తా భోజనం కానీయండి అన్నాడు,

అన్నిటికీమందే, అని నవ్వుముఖం పెట్టగలిగాడు లింగరాజు అన్నం తినసాగాడు,

అంతగా వరీ అయితే నిజగానే జబ్బుపడతారు వర్డ్సవర్త్ అనే కవి అలాగే జబ్బువడ్డాడు అయితే ఆయనే అప్పుతీర్చాల్సి వచ్చింది నేనంత తీర్చలేనను కుందాము దానికోవుపాయ మున్నది మొదట్లో యీస్థలం లీజుకి తీసుకున్నా గానీ. స్థలం యజమానురాలు చౌకగా అమ్మివేస్తాను కొనుక్కోమంటే. వాయిదాల పద్ధతిమీద వెలతీర్చేస్తానని కొనేశా ఈ ఆశ్రమం మీపేర రిజిష్టర్ చేస్తా నేను హక్కు వదిలేస్తా దీని విలువ మీరిచ్చిన అప్పుకన్న యెక్కువే అప్పుతీరిపోగానే మాస్థలం మా కిచ్చేయచ్చు ఈ లోపల లీజుకి తీసుకున్నట్టు అద్దెచెల్లిస్తాము తాపీగా వింటున్న లింగరాజుగారి మొహం చింకిచాటంత అయింది గబగబ మజ్జిగా అన్నం జూరుకుంటున్నాడు.

శాయిశౌరి అన్నాడు చూశారా నా ప్రకృతివైద్యం మీ మానసికరోగం నయమై భోజనంకానిచ్చారు. అని లేచాడు లింగరాజు లేచాడు,

రెండు గంటలు విశ్రాంతి,

సాయంకాలం నాలుగు నించీ నవ్వు థెరపీ మొదలవుతుంది ఇ డాక్టరు రోగుల పల్స్ చూడాలన్నాడు కొబ్బరి చెట్ల

కిందా, గున్న మామిడి చెట్టుకిందా, మర్రిచెట్టుకిందా చావలు వేశాడు రోగులుకాక యితరులూ యితరులూ బంధువులూ గూడాకూచున్నారు,

మీకూ యేదివింటే యేదిచూస్తే నవ్వువస్తుంది తెలియాలి అందుకనినాడీ మండలం చూచాను రైట్ బిగినౌతోంది, అని వెళ్లికొద్దిదూరంలో వున్న వేదికమీదికి వెళ్లి మైక్‌ముందు నుంచున్నాడు. డాక్టరుగొవ్వ అందగాడు పిన్నవయసు. బాగా తర్ఫీదైనాడు తెల్లనిపాంటూ ముదురు రంగు షర్టూ నల్లని బూట్లూ ఒత్తైననల్లని క్రాపూ మెరిసే తోలు పటకావున్న చేతివాచీ నవ్వు ముఖం

మనం సర్కస్ చూడటానికి వెళ్ళినప్పుడు, సర్కస్ పీట్స్ లో బఫూనే ఆనందమిచ్చి, ఆకర్షిస్తాడు నవ్విస్తాడు, నేలమీద పట్టామడిచి తీగలాగా కనిపించేట్టు చేసి దానిమీద నడవలేక కిందబడుతూ కనిపిస్తాడు రెండుగుఱ్ఱాలమీదా నాలుగుగుఱ్ఱాల మీద స్వారీ చూస్తాము వినోదమిస్తుంది కానిబఫూన్ ఒకగుఱ్ఱం పరుగెత్తుతుంటేనే స్వారీచేయలేక అవస్థపడుతూ వీపుమీదపడు కోనూ జూలుపట్టుకోనూ, పొట్టకిందికి జారి కిందపడకుండా రెండో వైపునించి వస్తుండగా రెండుమూడు నాలుగు గుఱ్ఱాలు పక్కపక్కనే పరుగెత్తుతాయి: నాలుగింటితో ఆబఫూన్ పడేయా నవ్వు తెప్పిస్తుంది; గమనిస్తే ఒక్కసారీ కిందపడడు అదేనేర్పరితనం ఒకవిధంగా కవిత్వ శైలిలోచెపితే అత్తవారిల్లే పర్మనెంట్ సర్కస్ డేరా గమనించండి. అత్తవారిల్లు అంటాముగాని మామగారిల్లుఅంచాముగానిఅనము అంటున్నాడు,

గుఱ్ఱాలు పరుగెత్తుతున్నట్టు నేర్పరి అయిన బహూన్ వాటి మీద చిత్రవిచిత్రగతులలో స్వారీ చేయటం వినబడ సాగింది కనబడసాగింది,

వైద్యుని గొంతు, మనకు సాంఘిక, రాజకీయాలలో గూడా నవ్వతెప్పిస్తూ వినోదమిచ్చేవారు కనబడతారు. అంటున్నాడు,

ఊబకాయం, పెరిగిపోయినపొట్టా తగ్గించుకోకపోగా వాటి వల్లవచ్చే అసౌకర్యాన్ని లెక్కచేయకవారి దైనందిన కార్య క్రమాలు చూస్తున్నారు. బాత్‌రూమ్ వాకిలిసన్నం, లోపలికి పోవాలి పొట్ట అడ్డం సినిమాహాలులో కుర్చీ సరిపోదు. నేలమీద కూచుని చూస్తున్నాడు విమానంలో సీటుచాలదు ప్రయాణం కాన్సిల్ చేసుకున్నాడు, అభినయం వాచికం అద్భుతంగా వున్నాయి,

మనకు బహూన్సేకాక క్లేసూన్సు గూడా ఉన్నారు. చెవిటి వారిని చూడగానే ఆటోమేటిగ్గా చేతులాడిస్తూ గొంతు పెద్దది చేసి, మాట్లాడేవారూ అభినయం పట్టేవారూ. సక్కుబాయి అత్త గారు అని అట్టమీదరాసి నెత్తికి అమర్చినామె, సక్కుబాయిని స్తంభానికి కట్టేసి, వాతలు పెట్టింది. వగవున్న చోట పెడితే ప్రేమ వున్నచోటతాకిసై. సక్కుబాయి మొగుడు, చొక్కా లేదు ధోవతీవున్నది, పెద్దగాయేడుస్తూ గంతులేస్తున్నాడు, అమ్మా దానికి పెట్టబోయివాతలు నాకు పెట్టావే అని వాతలు చూపితే కళ్ళు పెద్దవై పిచ్చిమొహం వేస్తుంది అత్తగారు సక్కుబాయిని కర్ర బట్టి కొట్టింది కర్రయెదురు తిరిగి అత్తగారినే బాదటం చూసి రోగులంతా నవ్వసాగారు,

అజా ఆవైద్యుడు రకరకాల అత్తగార్లని మిమిక్ వేస్తుంటే ప్రేక్షకులంతా ఆడామగా నవ్వుతున్నారు.

లోభి స్వభావం చూపుతున్నాడు వైద్యుడు,

వరవిక్రయంలో లింగరాజు యినప్పెట్టెనూ డబ్బునూ పూజించి, లక్ష్మీదేవిమీద దండకం చదువుతాడు,

ఈ పెట్టేనీ ఆలయంబు నాదేహంబె నైవేద్యంబు అని అగ్గిపుల్లచీల్లి సగంచేసి గీసి కర్పూర హారతివెలిగించి మూడుసార్లు ప్రపూదేసి, మిగిలిన కర్పూరం పొట్లంకట్టిదాచేస్తాడు నిద్రవేళ యిన ప్పెట్టెపక్కగా మంచంమీద కూచుని దైవధ్యానంచేస్తాడు

రామనామ తారకం భక్తి ముక్తి దాయకం

జానకీ మనోహరం సర్వలోకనాయకం.

నిద్రపట్టదు, మంచం జరుపుతాడు చివరికెలాగై తేనేం కన్నుమూస్తే, దొంగలుపడి, ఇనప్పెట్టెదోచినట్టు కలవచ్చి తుళ్ళిపడిలేచి అరుస్తాడు.

చూస్తున్న లింగరాజుకి నవ్వువచ్చింది.

నా అవస్థకొంచెం అలాగేవున్నది. అనుకున్నాడు.

తర్వాత మతిచలించిన వారిని అనుకరిస్తు చెప్పుకెత్తూ అభినయించాడు సినిమా చూస్తున్నట్టు భ్రమకల్పిస్తాడు.

అందమైన కూతురు విడో, దాని ఆస్తిమీద కన్నుంచిన తల్లి కూతురు మీద నిఘాపుంచింది, డబ్బా అందనీదు తిట్టుతూ గేలిచేస్తు కొట్టుతూ డామినేట్ చేస్తుంది కూతురు అలివిగాక ముదిరిపోయి నాలిక బైటబెట్టి వెక్కిరిస్తు ఒంటికాలిమీద కుంటుతూ గెం

తుతూతల్లిని యిమిటేట్ చేస్తుంది తల్లినై జం ప్ టబెట్టింది దాంతో తల్లి చీపిరి అందుకున్నది, కూతురు అకొండచీపురు వడేసి లాక్కని, తిరగేసి తల్లినెత్తిన కొట్టసాగింది, ఆచిత్రం కళ్ల కట్టగా ప్రేక్షకులంతా పెద్దగానవ్వసాగారు,

ప్రముఖతారల ననుకరించాడు కవులను గాయకులను. కచేరీలను, చర్చావేదికలను అనుకరించాడు చివరికి కోతులను. చింపాంజీని. వురాంగ్‌టాంగ్‌ని అనుకరిస్తూ అభినయిస్తు గోరిల్లా లాగా అరుస్తుండగా అత్తగారల్లే కనిపించాడు, మరుక్షణంలో గోరిల్లాలాగా.

కిందబడి పొర్లుతూ నవ్వసాగారు ఆడియన్స్.

ఆరుగంటలైంది దీపాలు వెలిగినై డాక్టర్ రంగ థామ్ మెస్మరైజ్ చేయటం ఆపి, మైక్ అవతలుంచి ప్రేక్షకుల మధ్యకు వచ్చేశాడు చెమటలుకారు తునన్ని మొహాన్ని మెడనూ టవల్తో తుడుచుకున్నాడు సీరియస్‌గా చూస్తూ అన్నాడు.

ఇవాళ్టికి ధేరపీచాలు అంతనవ్వెందుకొస్తుంది?

లేచికూచుని యింకా నవ్వారు.

షైరక్‌ని చూసి మనం నవ్వుతాము వాడిఅత్యాశా దుశ్చింతా, చివరికంతా కోల్పోవటం అనంద మిస్తుంది, అలాగే ప్రపంచాన్ని చూసి ఆనందించాలి,

సోఫాలో వున్న శాయిశౌరి నవ్వుతున్నాడు.

ప్రేక్షకుల వెనకనించి పెద్దమనిషి శెట్టితోవచ్చాడు కూడా కొడుకూ, భార్యా, బావమరిదీవున్నారు.

శాయిబాబూ। డబ్బుతీసుకుని బయలుదేరితే రైలు ప్రమాదం జరిగింది పధ్నాలుగు గంటలు లేటు రైలుమార్గం బాగుచేయించి రైలు బయలుదేరదీశాడు బాబుయేమి అపోకర్యా నికిలో నౌతాడౌనని దిగులు పడ్డాను మాటతప్పావని నిందవేస్తా రేమోనని భయపడ్డాను ఇడుగో మా అబ్బాయి వాడికోరికతీరింది మెడకల్‌కాలేజీచేరి చదువుతున్నాడు కర్నాటకరాష్ట్రంలో సీటి వ్వారు. ఇతరరాష్ట్రాల వారికని ఒకసీటు కేటాయించి వుంచుతా రుట అదిచ్చారు నమస్కారం, అన్నాడు తక్కినవారూ దణ్ణం పెట్టారు.

శాయిశౌరి సంతోషించాడు, లింగరాజు లేచి వచ్చాడు, అదుగో మీరిచ్చిన అప్పుచెల్లుపెట్టాలని వచ్చాడు ఇంక మనకేయిబ్బందీలేదు, మీరు అనవసరంగా వరీ అయినారు, లోపలికిపోదాం.

ప్రకృతివైద్యం వల్ల బెణుకు నెప్పినయమైన రామిరెడ్డి ఆరటి పళ్ల గెల పెద్దదీ, వెలగపళ్లూ, ముంతఖర్జూరపు తాటాకు బుట్టా శాయిశౌరి ముందుంచి వందనం చేశాడు.

శాన్నాళ్లయింది సీలమండవద్ద, పాదంపెణగబడి నెప్పి పటి, అవ్వటినించీ పాదం నేలమీద మోపలేక కుంటుతూనే వున్నా బాబూ, మీవైద్యం వల్ల రెండువారాలకే నయమైంది, ఇప్పుడు సీలమండలోపల కలకలేదు కుంటుతూ నడవటంలేదు ఇవి మీ ఆశ్రమానికి బహుమానంగా తెచ్చాను నేను స్కూటర్ కొనుక్కున్నా. నడపటం నేర్చుకుంటున్నా అని సంతోషంతో చెపుతూ, జేబులోనించి పందరూపాయలనోట్లు అయిదు తీసి, వంగి యివ్వబోయాడు.

అక్కర్లేదురెడ్డీ! ఇవి అంత ఖరీదూచేస్తాయి ఆ అరటి అమృతపాటీ! అన్నాడు శాయిశౌరి వండ్లు ఆశ్రమానికి ఇవి మీకూ. చాలా శ్రద్ధతీసుకున్నారు స్వయంగా దగ్గరుండి మాసేజ్ చేయించి బాండేజ్ చేశారు బెల్లం, నీరుసున్నం నూరి వట్టీ వేశారు. మళ్లా అరాక సున్నం బిళ్లలు బిళ్లలుగా తీసేస్తుంటే నెప్పేలేదు అదంతా వినోదం గూడా యిచ్చింది మాసేజ్ చేసిన వైద్యునికీయిచ్చాను తీసుకోండి అని అందించాడు.

కనిపిస్తూవుండు వచ్చిపోతూవుండాలి లోపలయింకా వచ్చివున్నదా బాగా అతుక్కున్నాయా తెలిసిపోతుంది అన్నాడు శాయిశౌరి,

అలాగేబాబూ! అని దణ్ణం పెట్టి వెళ్ళిపోయాడు.

ఇద్దరు ముందుకొచ్చారు.

అలా కూచోండి యేమిటి బాధ

ఇది శరీరసంబధమైన బాధగాదు బాబూ! అని వారిద్దరిలో ఖద్దరు ధారి నీళ్లు నమిలాడు,

యేదైనా చెప్పచ్చు తీసేయగలనేమోచూస్తా.

అక్కడింకెవరూ లేరని గమనించి రెండోపెద్ద మనిషి. పట్టంచుల వుత్తరీయం, ధోవతీ, లాల్చీ, చేతికర్రా, కళ్లజోడూ ఉన్నాయన అన్నాడు.

మావాడు యెన్నాళ్లికీ పరీక్షవెగ్గటం లేదు యెచాటమీతో పోతున్నది. పరీక్షాధికారిముక్కుకు సూటిగా పోయేవాడులాగా ఉన్నాడు, యేదోపాసైనాడనమని మీరు చెప్తారనివచ్చాము.

మీరు చెబితే కనికరిస్తారుట ఆయన మరొకరు చెప్పారు అఫిషల్ వర్కకన్నా వనికిరాడా? మేము చూసుకుంటాము డిగ్రీ రానీ యండి అని మేము కాళ్లు వట్టుకోబోతే ఆచార్యుడు ససేమిరా అన్నాడు మున్సిపాలిటీలో మీబంధు ఒకరు వున్నారు. వారి ఉద్యోకరి వర్మనెంట్ చేయిస్తాము కమీషనర్ మాబంధువే మీ ఆశ్రమానికి ముంది ప్రహరీలేదు ముళ్ళతీగేరక్షణ నేను ప్రహరీ కట్టించాలని తీర్మానం చేసుకున్నామ అప్పైని శాయిశౌరి దయ అని నవ్వుతూ దణ్ణం పెట్టాడు శాయిశౌరీనవ్వి, అలాగే చేసి పెడతా అన్నాడు వాళ్లిద్దరూ లేచి సెలవు పుచ్చుకున్నారు. తొట్టిస్నానం థెరపీ డాక్టరొచ్చాడు కూచున్నాడు.

యేమంటావు మిత్రమా? ఆరోగికి తొట్టిస్నానం థెరపీతో ఆవ్యాధికుదురుతుందని చెప్పేదా? ఇక్కడ ఇంపేషంటుగా వుంచుతామంటున్నారు రోగిహైక్లాస్ రోగే,రోగం గూడా తీవ్ర మైనదే బుద్ధి పెడతలబట్టింది తాబట్టివకుందేటికి మూడేకాళ్లంటు న్నాడు వైద్యశాస్త్రం పూర్తికావచ్చింది. పిజి కోర్సుకి సెలక్ట్ అయినాడు. పెళ్లికొడుకైనాడు. ఏకమాత్రపుత్రుడు తల్లి దండ్రులు తల్లడిల్లుతున్నారు. అనిరోగం సిమ్‌టక్స చెప్పాడు. ఫీజుబాగాముట్టుతుందని అభినయించాడు.

శాయిశౌరి నవ్వుతూ తలూపుతూ విన్నాడు.

నువ్వు నవ్వుతున్నావుగానీ, నీకు బిపి వున్నది ఒకటే ఆవేశ. మార్గం చూద్దాము అడ్మిట్‌చేయించు అసలు సమస్య రాబట్టాలి యెవర్ని పెళ్లాడితే యేమిటి ఇరువాగుల వారూ ఉచిత వైద్యం కోరతారు నేనందుకే వ్రకతిచికిత్సే తగినది అంటాను ప్రకృతే మనకుచాలా ఔషధాలు వుత్పత్తి చేస్తుంది కసిందాతూ

పసుపూ నూరి పేరిననెయ్యి కలిపి, యినపవస్తువుతోవగి గాయమైననచోటపెట్టి కడితే విషాక్తంగాకుండా నీరు చేరకుండా గాయం నయమౌతుంది బెల్లంవెచ్చబెట్టి వెచ్చగా ముద్దచేసి కడితే ముల్లుగుచ్చుకున్న చోట నీరుతో పాటు ముల్లూలాగేస్తుంది గానుగచెట్లగాలి క్షయను నయంచేస్తుంది, అనినవ్వుతున్నాడు స్నేహితుడు నవ్వాడు, అదినిజమేగాని మిత్రమా ఇక్కడ కార్ల వ్యాపారంపెట్టి లక్షాధికారి అయినవాడి కూతుర్ని మనహీరో పెళ్లాడబోతున్నాడు ఇటువైపు తండ్రీ వుద్దండుడే వధువుకి కుష్ఠివున్నదనీ, దాస్తున్నారనీ పేగు అందింది దాంతో క్లిష్ట సమస్యయేర్పడింది ఈయన మేనగోడల్లూ మెడిసినే దాన్ని ప్రీతియేడూ పిలకపట్టుకు పైకిలాగుతున్నారని వరుడు విన్నాడు ఒకరు నాగార్జున యూనివర్సిటీ అయితే మరొకరు కాకతీయ యూనివర్సిటీ ఒక తండ్రి ఫార్మకాలజీహెడ్ ముసుగులో గుద్దులాటలాగాఉన్నది యవారం వరుని మకురుతనం నయం చేసి తండ్రి యెంపిక చేసిన వధువుతో ముడిపడేట్టుచూడాలిట అదీ రోగం.

శాయిశౌరి నిదానంగా విని చాలా వుత్సాహంగా లేచాడు. మనం రెండుకార్లు కొనుక్కోవాలి నేను ఆటో యెక్కలేక పోతున్నా ఒక కారు నాఅధీనంలో వుంటే మరొకటి ఆశ్రమానికి పనికివస్తుంది పురానా రోగుల్ని యింటి దగ్గర దింపిరావచ్చు.

దాంతో యీరోగం కుదుతుందా?

కుదరచ్చు ఆశావాది కావాలి.

మిత్రులు నలుగురూ మిలియనీరింటికి వెళ్లారు నవ్వు ముఖాలు మైత్రీ భావం చూపారు.

వెంకట్రాయుడుగారు సాదరంగా ఆహ్వానించారు కార్లను గురించే మాట్లాడారు, ఆయన పుబ్బిపోయాడు,

మీ ఆశ్రమానికి మంచిపేరేవస్తున్నది విన్నాను పబ్లిసిటీ యిస్తున్నారనుకున్నాను కాదు నయమైన వాళ్ళ ద్వారానే విన్నాను అని డిగ్రింకులు తెప్పించాడు కుర్చీల్లో స్థిరపడ్డారు, శాయిశౌరి కాలు మీదకాలు వేసి ఊపుతూ ఆడిస్తూ అన్నాడు.

మీరుస్వయంగా వచ్చిచూడవచ్చు మాప్లాబ్లమ్స్ మాట్లాడచ్చు శరీరవ్యాధులేగాక మానసిక రుగ్మతలు గూడా నయంచేస్తాము రెండు కార్లూ కొనేందుకు మీరేముహూర్తం పెట్టించండి పార్టీయిద్దాము అవసరమైతే పూజ గూడా చేయించిటెంకాయ కొడదాము అరేంజ్ చేయిండి,

అలాగే, అది నిశ్చయమైంది మాఅమ్మాయి పెళ్లి సమస్యలాగా తయారైంది దాని మీదలేనిపోని నిందలు కల్పించి ప్రచారం చేశారు నాశత్రువులు కొద్ది సంవత్సరాలలోనే నావ్యాపారం పెద్దదై నేను మిలియనీర్నికావటం ఒక కారణం అది జెలసీ యేదో చిన్న మచ్చ చర్మంమీద కనబడితే టెస్టు చేయించుకొమని పెట్టరాని పేరుపెట్టి వ్యాపిస్తుందని గూడా భయపెట్టారు అని బాధవ్యక్తం చేశాడు వ్యాపారి.

వారన్నది కాకపోవచ్చు మాప్రకృతి చికిత్సవైద్యశాలకుతీసుకురండి ఒకవేళ అదే అయినా, క్యూర్‌చేయటం ష్యూర్ ఇప్పుడు వైద్యంచాలా ప్రగతి సంపాయించింది.

దానిని వరించి దానినే చేసుకోవాలనే అబ్బాయి బిదూరం చేస్తున్నారు, వాడి గుట్టు నాకు తెలుసు క్లెప్టోమేనియాక్

అటెండ్‌కాకుండా జల్పారాయుడైతే, తల్లికి తెలిసి వెళ్లి ఒక యాడాది కొడుకు దగ్గరే వున్నాదట యెలాగోక్లాసుకు పంప గలిగిందట యేం మా అమ్మాయి తగవా, వీరిసంబధం కన్న, పదిరెట్లు మంచి సంబంధం తేగలను అదికోరుకున్నదే అని దాని కోరిక నెరవేరాలని చూస్తున్నా అన్నాడు వ్యాపారి.

తప్పకుండా చూద్దాం మాకు తెలిసినవాగూ వున్నారు. మేము చూవగలము మీకా శ్రమేవుండదు! అన్నాడు శాయిశౌరి

చాలా ధైర్యమిచ్చారు నాఆరోగ్యం గూడా చక్కబరుస్తారా. అన్నాడు రాయుడుగారు తనతో పనిబడివచ్చారు గదా శ్రద్ధ తీసుకుంటారని.

తప్పకుండానూ ముందు మీరు యీనాటి నించేవరి కావటం మానేయాలి నిర్మలమైన మనస్సుతో మా ఆశ్రమానికి మీ అమ్మాయిని గూడా వెంటబెట్టుకురండి భోజనసదుపాయమున్నది తాజాశాకాహార మెంతరుచో చూడచ్చు.

తప్పకుండా వస్తాము అని లేచారు రాయుడుగారు వాళ్లూ లేచారు.

జబ్బపేరు పైకి రానీయకుండా పూర్తిగా నయంజేస్తామన్నారు గ్రంధాలు చదివి వినిపించారు విలువైన ప్రకృతి వైద్యంతో పూర్తిగా నయంచేసుకుని ఆరోగ్యవంతులైన యిద్దరు ఆశ్రమవాసులను చూపారు వారి పాతఫోటోల్ను చూపారు.

శాయిశౌరి చూపించిన మరొక సంబధం వెంకట్రాయుడు గారికి నచ్చింది నిశ్చయిస్తానన్నాడు.

వరునకూ మనస్సు నొప్పికలక్కుండా ఆవ్యాధి సంతతికి రావచ్చని లేదా మనమలకి మనమురాళ్లకి రావచ్చనీ వైద్య గ్రంథాలు చదివించారు దాంతో వరుడు తండ్రి యెన్నిన ఆయన మేనగోడల్ని చేసుకోటానికి ఒప్పుకున్నాడు.

అవిధంగా శాయిశౌరి ప్రకృతిచికిత్స, నిరపాయకరమని ఋజువుచేశారు, స్నేహితులు ప్రచారంచేశారు ఫీజుచెల్లించ లేని వారు యేదైనా వ్యవహారం చక్కదిద్ది పెడతారు.

ఇప్పుడు ఆ ఆశ్రమం యింతా ఆకర్షవంతంగా వుండి, రోగులతో కలకలలాడుతూ వుంటుంది.

మంచి యెత్తైన ప్రహరీ, పూలతోటా, ఫలవృక్షాలు, కూరపాదులూ, కాటేజస్, పావురాలూ, కుక్కపిల్లలూ, పిల్లి పిల్లలూ, ఓ నెమలి గోడమీదా, రెండు కార్లు షెడ్డులోనూ కానవస్తాయి.

దాసభావం పెంపొందించుకోవాలకునే వారు దాదులుగా, మేల్‌నర్సెస్‌గా తర్ఫీదౌతారు. విదేశీయులుగూడా ఆశ్రమంలో కాటేజస్‌లో కనిపిస్తారు.

పక్కనే వున్న ఖాళీస్థలం లీజుకు తీసుకోబోతున్నాడు శాయిశౌరి,